

జిల్లాకేంద్రంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



ఇల్లంతకుంటలో బతుకమ్మతో ఎంపీపీ కుటుంబసభ్యులు



జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

# ఒక్కేసి పువ్వేసి.. చందమామ

- ఘనంగా సద్దుల బతుకమ్మ
- పూలవనాన్ని తలపించిన పల్లెలు
- అలరించిన మహిళల ఆటా పాట



ఇల్లంతకుంట మండలం దాచారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జిల్లా కేంద్రంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 22: తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే సద్దుల బతుకమ్మ పండుగను నియోజకవర్గంలో ఆదివారం మహిళలు కన్నుల పండుగలా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గునుగ, పట్టకుచ్చు, తీరొక్క పూలతో అందంగా పేర్చి, మధ్యలో గౌరమ్మను ఉంచారు. బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో ఉంచి బతుకమ్మ, కోలాటాలు ఆడారు. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్లి గ్రామశివారులోని కుంటలో పోయిరా గౌరమ్మ.. పోయిరా.. అంటూ పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు సత్తిపిండిని ఒకరికొకరు అందించుకొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీపీ పిల్లి రేణుక, మహిళా ప్రజాప్రతినిధులు కోల అంజవ్వ, మునిగె అమృత, కొత్తపల్లి వాణి, పందిల్ల నాగరాణి, ఎన్గందుల అనసూయ, ఇల్లెందుల గీతాంజలి, పాశం సరోజన, దాసరి సుజాత, కదిరె రజిత, తెడ్డు అమృత, నిమ్మ లక్ష్మి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

వీర్నపల్లి, అక్టోబర్22: మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, మహిళలు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 22: తంగళ్లపల్లి మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, పెద్దూరు, సర్దాపూర్, జగ్గారావుపల్లె, బోనాల, చిన్నబోనాలలో సద్దుల బతుకమ్మ ఘనంగా జరుపుకున్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 22: మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఎంపీపీ జనగామ శరత్‌రావు దంపతులు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గంభీరావుపేట, అక్టోబర్ 22: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, మహిళా ప్రజాప్రతినిధులు స్వయంగా బతుకమ్మ పేర్చి గ్రామస్తులతో కలిసి బతుకమ్మ ఆడారు. చెరువులో నిమజ్జనం చేసే వరకు గ్రామస్థులతో కలసి వెళ్లారు.



తంగళ్లపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గండిలచ్చపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గంభీరావుపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ముస్తాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కోనరావుపేట మండలం కనగర్తిలో బతుకమ్మలతో మహిళలు



జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బానోత్ రేణుకా, W/o అంజయ్య, R/o. 1-7/A/6, రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 1694.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 103/ఆ/2, రుద్రంగి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-10-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి.,
సిద్దర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.